# మనం



## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 10 - మే - 2026 : పేజీలు 8


## రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బొమ్మణహల్ మే 9 మనం న్యూస్ :** మండలం లోని కురువల్లి గ్రామంలో స్థానిక తహసీల్దార్ మునివేలు ఆధ్వర్యంలో శనివారం రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయనకు మండల టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలుకుతూ పూలమాలతో

మిగతా 2లో

### గీతం పేరుతో మోసం..!

## అధికారులు మౌనం ఎందుకు..?






**అక్రమ గీతం బోర్డులు తొలగించి నిర్వాహకులపై కేసులు పెట్టాలి- బీఎస్పీ నేత చిందా నూరు నాగరాజు హెచ్చరిక**

**గుత్తి, మే 09 మనంన్యూస్ :** అనంతపురం లో వున్నా గీతం కళాశాల పేరుతో భారీ బోర్డులు ఏర్పాటు చేసి తల్లిదండ్రులను, విద్యార్థులను మోసం చేస్తున్న శ్రీ గీతం కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిందా నూరు నాగరాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నాలుగు రోజుల క్రితమే రీజినల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ (ఆర్ఐఓ) వెంకటరమణ నాయక్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. గీతం కళాశాల పేరుతో అక్రమంగా బోర్డులు ఏర్పాటు చేసి, ప్రజలను ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులను తప్పుదోవ పట్టిస్తున్న శ్రీ గీతం అడ్మిషన్ల కోసం మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతులు, గుర్తింపులు లేని కోర్సులను ఉన్నట్లుగా ప్రచారం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యను వ్యాపారంగా మార్చి అమాయక ప్రజల నమ్మకాన్ని దోచుకునే ఇలాంటి సంస్థలపై విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఫిర్యాదు చేసిన తరువాత కూడా సంబంధిత అధికారులు స్పందించకపోవడం వెనుక రాజకీయ ఒత్తిడులున్నాయా..? లేక అధికారుల నిర్లక్ష్యమా..? అని అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే గీతం పేరుతో ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించి, అక్రమ ప్రచారానికి పాల్పడుతున్న శ్రీ గీతం నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థి సంఘాలతో కలిసి ఆందోళనలు చేపట్టి విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే సంస్థలను ప్రభుత్వం ఉపేక్షించకూడదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తల్లిదండ్రులకు న్యాయం చేయాలని నాగరాజు కోరారు.



## ఐకమత్యంగా ముందుకు వెళ్దాం



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 9 మనం న్యూస్ :** వాల్మీక సోదరులందరూ ఐకమత్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట సర్కిల్లో వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణ పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ తో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు, వందల సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు. నాయకులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఎస్టీ జాబితా కోసం వాల్మీకులు చేసిన పోరాటంలో అప్పట్లో తొలి అడుగు వేసింది రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మేనన్నారు. వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి ప్రజలకు ఒక అద్భుతమైన సందేశంతో కూడిన గ్రంథాన్ని అందించారన్నారు. కుటుంబ విలువలు, మనుషుల మధ్య సంబంధ బాంధవ్యాలు ఎలా ఉండాలన్నది రామాయణం ద్వారా చెప్పారన్నారు. ఇది కేవలం హిందువుల పవిత్ర గ్రంథం మాత్రమే కాదని.. ప్రతి మనిషి కచ్చితంగా చదివి, ఆచరించాల్సిన మార్గాన్ని సూచించిన పుస్తకమని అన్నారు. అలాంటి మహర్షి విగ్రహం ఒక ముఖ్యమైన కూడలిలో ఏర్పాటు చేయడం ద్వారా ఎంతో మందికి స్ఫూర్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ ఐక్యంగా నిర్వహించడాన్ని శ్రీరామ్ అభినందించారు. అంతా కలిసికట్టుగా పని చేస్తే ఆ కార్యక్రమం ఎలా ఉంటుందని చెప్పడానికి ఇదే ఒక ఉదాహరణఅన్నారు. బోయలతోతమ కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. రాజకీయాల్లోనే

మిగతా 2లో



- ✦ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తొలి అడుగు పరిటాల సునీతమ్మదే
- ✦ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, మధుసూదన్ రెడ్డి, ఇతర నాయకులు
- ✦ అట్టహాసంగా సాగిన విగ్రహావిష్కరణ, వందల సంఖ్యలో పాల్గొన్న వాల్మీకులు
- ✦ మా ప్రతి అడుగులోనూ వాల్మీకుల సహకారం ఉందన్న శ్రీరామ్

## డంపింగ్ యార్డుగా మారిన లేపాక్షి చెరువు..



**పంచాయతీ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు**

**లేపాక్షి మే 09 (మనం న్యూస్):** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి కొలువైన సత్యసాయి జిల్లా లేపాక్షి మండల పరిసరాల్లోనే దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ రహదారి 544ఈ ప్రక్కనే ఉన్న లేపాక్షి చెరువు ప్రస్తుతం చెత్త, వ్యర్థాలతో నిండిపోయి డంపింగ్ యార్డును తలపిస్తోంది. చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ఈ ప్రాంతం ఇలా అపరిశుభ్రంగా మారడం పట్ల స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోకి టన్నుల కొద్దీ వ్యర్థాలు...లేపాక్షి చెరువు ఒడ్డున ప్లాస్టిక్ కవర్లు, గృహ వ్యర్థాలు, కోళ్ల వ్యర్థాలు, ఇతర చెత్తను పెద్ద ఎత్తునపడేయడంతో చెరువు మొత్తం కలుషితమైంది. ముఖ్యంగా ఈ చెత్తను పంచాయతీ యంత్రాంగం పర్యవేక్షణలోనే పడేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెరువును సంరక్షించాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. హంద్రీనీవా నీటిలో కలిసిన చెత్త...ఇటీవల హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా లేపాక్షి చెరువుకు నీరు విడుదల చేయడంతో, ఇప్పటికే పేరుకుపోయిన వ్యర్థాలు అన్నీ నీటిలో కలిసిపోయాయి. దీంతో చెరువు నీరు పూర్తిగా కలుషితమై మురుగు నీటిలా మారిపోయింది. నీటిమీద తేలుతున్న ప్లాస్టిక్, చెత్త దృశ్యాలు పర్యావరణానికి ఏర్పడుతున్న ముప్పును స్పష్టం







మిగతా 2లో

చేస్తున్నాయి. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపైనా విమర్శలు... చెరువు పరిస్థితిని ఇరిగేషన్ అధికారులు తరచూ గమనిస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు ప్రతిరోజూ ఈ మార్గంలో వస్తూ పోతున్నప్పటికీ చెత్త తొలగింపు, నీటి సంరక్షణపై కనీస స్పందన లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు.

దుర్వాసనతో ప్రయాణికుల ఇబ్బందులు..చెరువు పక్కనే

# ఐకమత్యంగా ముందుకు వెళ్దాం

కాకుండా గతంలో పరిటాల కుటుంబం చేసిన పోరాటంలో కూడా వాల్మీకులు తోడున్నారన్నారు. వారు తమ కుటుంబ సభ్యులు లాంటివారన్నారు. అందుకే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలనే పోరాటంలో తొలి అడుగు మంత్రిగా పరిటాల సునీతమ్మ వేశారన్నారు. అసెంబ్లీలో దీనిపై తీర్మానం ప్రవేశపెట్టి.. ఆ తర్వాత పార్లమెంట్ వరకు తీసుకెళ్లారన్నారు. ఇందులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నేటికీ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఒక రాష్ట్రంలో ఉన్న వాల్మీకులు ఒక్కో ప్రాంతంలో ఒక్కో జాబితాలో ఉండటం సరైంది కాదన్నారు. కచ్చితంగా వారిని ఎస్టీ జాబితాలో చేర్చేలా జరిగే పోరాటంలో తమ వంతు సహకారం ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సుధాకర్,రాఘవ, టైలర్ గోపాల్, భీమనేని ప్రసాద్ నాయుడు, చీమల నాగరాజు, బొట్టు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# డంపింగ్ యార్డుగా మారిన లేపాక్షి చెరువు..

జాతీయ రహదారి ఉండటంతో ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణిస్తుంటాయి. కోళ్ల వ్యర్థాలు, చెత్త కుప్పల నుంచి వస్తున్న భరించలేని దుర్వాసన కారణంగా వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు ప్రయాణికులు ఈ మార్గంలో ప్రయాణించడానికే ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. పశువులు, జంతువులకు కూడా ముప్పు...చెరువు వద్దకు సమీప గ్రామాల పశువులు, ఇతర జంతువులు నీరు తాగేందుకు వస్తుంటాయి. అయితే చెత్త, ప్లాస్టిక్, కలుషిత నీటి కారణంగా అవి కూడా రోగాల బారిన పడే ప్రమాదం ఉందనిస్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పర్యావరణ కాలుష్యం కారణం గాజీవవైవిధ్యంపైకూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

ప్రజల ఆరోగ్యంపై ప్రభావం...చెత్త కుప్పల వల్ల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దీంతో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, చర్మవ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చెరువు పరిసరాల్లో నివసించే ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ లేపాక్షి వంటి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్ర పరిసరాలను వెంటనే శుభ్రపరచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువులో పేరుకుపోయిన చెత్తను తొలగించి, ఇకపై వ్యర్థాలు పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంచాయతీ, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి చెరువును పరిరక్షించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సాలువతో సత్కరించారు. ఈ మేరకు మండల టీడీపీ నాయకులతో కలిసి పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. భూ హక్కులకు చట్టబద్ధమైన గుర్తింపుగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరంఅదేగ్రామంలోనిర్వహించినప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర్లకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

– జీఓ 92తో వడ్డెర్లకు భరోసా.. – సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వడ్డెర సంఘం

**అనంతపురం, మే 9 మనం న్యూస్ :** నగరంలోని వడ్డెర సంఘం జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. వడ్డెర్లకు ప్రభుత్వం ప్రకటించిన పలు సంక్షేమ నిర్ణయాలకు కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వడ్డెర సంఘం అధ్యక్షుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దేవళ్ల మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొండ క్వారీలలో వడ్డెర్లకు 33 శాతం పనులను కేటాయించడం, 50 శాతం రాయల్టీ రాయితీ కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వడ్డెర్ల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా నిలుస్తోందని తెలిపారు. వడ్డెర్ల ఆరాధ్యదైవం వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా జీఓ ద్వారా ప్రకటించిగుర్తింపుతీసుకొచ్చినపార్టీటిడిపి అన్నారు. జీఓ 92 ద్వారా వడ్డెర్లకు మరింత భరోసా కల్పించిందని తెలిపారు. భవిష్యత్తులో వడ్డెర్లను విద్యాపరంగా ఉద్యోగాలను కేటాయించాలని, అదేవిధంగా ఉపాధి కోసం బోర్ వెల్స్,జెసిబి, హిటాచి, టిప్పర్లు, అనేక సాంకేతిక యంత్రాలలో 45 శాతం రాయితీ ఇచ్చే విధంగా, ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నాయకులంతా సమిష్టిగా కృషి



చేస్తున్నామని వెల్లడించారు. వడ్డెర్ల సమస్యల పరిష్కారానికిప్రభుత్వంతోచర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వడ్డే సుధాకర్, వడ్డేవెంకటరాముడు,వడ్డే రవి, వడ్డే ఆదినారాయణ, వడ్డే బ్రహ్మయ్య, వడ్డే రాజు, బెల్దార్ ఆది, బాషా, నరేష్, ఉజ్జినప్ప, దస్తగిరి, తాటిచెర్ల ఆదినారాయణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బుక్కరాయసముద్రంలో జంతు బలులు తగదు



**అనంతపురం, మే 9 మనం న్యూస్ :** జంతు బలులు తగదు అంటూ జిల్లాలోని అనుబంధ శాఖల ఉన్నతాధికారులందరికీ హైకోర్టు చీఫ్ జస్టిస్ లిసా గిల్ నోటీసులు జారీ చేసినప్పటికీ అధికారులందరూ పెద్దమ్మ జాతర నిర్వాహకులతో లోపాయి కారి ఒప్పందం కుదుర్చుకొని యదేచ్ఛగా జంతుబలులు నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశారని బుక్కరాయసముద్రం గ్రామ ప్రజలు మనేరి మనోహర్, మాజీ జెడ్పిటిసి కొండన్న, ఆదినారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 12, 13 తేదీలలో హనుమజ్జయంతి వంటి పర్వదినాలు ఉన్నప్పటికీ బుక్కరాయసముద్రం గ్రామానికి చెందిన కొంత మంది కమిటీగా ఏర్పడి పెద్దమ్మ జాతర ముసుగులో మూగజీవాలైన గొర్రెలు, బర్రెలు, మేకలు, కోళ్లు ఇలా అనేక ప్రాణులను వేలాదిగా బలులు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారని గ్రామ సంక్షేమం కోరే పెద్దలు పేర్కొన్నారు. తాము ఏ పార్టీకి అనుకూలం కాదని, గ్రామం యొక్క క్షేమం కోరే ప్రజలుగా జంతువులను దేవర పేరుతో బలి చేయడం సరికాదని తాము సూచించినప్పటికీ పెడచెవిన పెట్టారని వారు తెలిపారు. దీంతో తాము విధిలేని పరిస్థితిలో హైకోర్టును ఆశ్రయించి తహసిల్దార్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ కు, పశుసంవర్ధక శాఖ విభాగానికి, జిల్లా కలెక్టర్ కు ఇలా జంతు బలులను నియంత్రించగలిగే అన్ని ప్రభుత్వ శాఖలకు హైకోర్టు చీఫ్ జస్టిస్ నోటీసులు జారీ చేసినా.. జాతర నిర్వహించే పెద్దలు ఖాతరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వయానా హైకోర్టు చీఫ్ జస్టిస్ జంతు బలులు ఆపాలని, జంతు బలులు చేయడం సరికాదని, జిల్లా యంత్రాంగానికి నోటీసులు జారీ చేసినప్పటికీ, చట్టాన్ని రక్షించాల్సిన అధికారులందరూ చేతులు కట్టుకుని చేష్టలుడికి పెద్దమ్మ జాతర నిర్వహించేందుకు సన్నాహం చేస్తున్నారని వారు తెలిపారు.

# ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్‌లో డాక్టరేట్ ప్రధానం

**అనంతపురం, మే 09, మనంన్యూస్ ;** స్థానిక బాలాజీ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న కె.వీర ప్రకాష్‌కి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం యూనివర్సిటీ, ఇండోర్ వారు ఎడ్యుకేషన్ సబ్జెక్టులో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( పీహెచ్ డీ) డిగ్రీ ప్రధానం చేశారు. కె.వీర ప్రకాష్ ఎక్స్పరిమెంట్ ది డిజైన్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ అప్రోచెస్ అండ్ స్టాండర్డ్స్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీస్ ఫర్ స్కేల్ అండ్ వెరైటీ యాజ్ కాంట్రాడిక్ట్ టు ఏ సింగిల్ ఈ– లర్నింగ్ సిస్టం అనే అంశం మీద సమర్పించిన థీసిస్ కి యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేశారు. అనంతరం కె.వీర ప్రకాష్ మాట్లాడుతూ.. ఏ ప్యాశీడమిక్ సమయంలోనైనా విద్యార్థులు ఉపయోగించుకోవడానికి ఈ–లెర్నింగ్ సాఫ్ట్ వెర్ టెక్నాలజీ సిస్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు.అలాగే తాను ప్రతిపాదించిన ఈ –లెర్నింగ్ సాఫ్ట్ వెర్ సిస్టం విద్యార్థుల అభ్యున్నతి పై ప్రభావం చూపుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా కె.వీర ప్రకాష్‌కి శ్రీ బాలాజీ విద్యా సంస్థల, చైర్మన్ డా. పల్లె కిషోర్, కరస్పాండెంట్ డా. పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె



సింధూరరెడ్డి,స్పెషల్ ఆఫీసర్, డా. టీ.శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి, కే.శ్రీకాంత్ రెడ్డి, ఆఫిలియేషన్ డీన్, డా. పి.నటశేఖర్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కె.వీర ప్రకాష్ తన పరిశోధన గ్రంథం సమర్పి ంచడంలో సహకారం అందించిన కళాశాల యాజమాన్యానికి, ముఖ్యంగా డా.పి.నటశేఖర్, మిత్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# అంగరంగా అత్యంత వైభవంగా డాక్టర్ స్వామిదినేష్ జన్మదిన వేడుకలు

– వివిధ సేవకార్యక్రమాల్లో వైసిపి శ్రేణులు



**మడకశిర,మే 09,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యుడు డాక్టర్ తిప్పేస్వామి తనయుడు వైసిపి యువనేతడాక్టర్ స్వామి దినేష్ జన్మదిన వేడుకలను శనివారం వైసిపి శ్రేణులు అంగ రంగా అత్యంత వైభవంగా నిర్వహించారు.దివంగత మహా నేత, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.ఈసందర్భంగాపట్టణంలో వివిధసేవకార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ రాంచంద్రరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తనయుడు వైసిపి యువనేత డాక్టర్ స్వామి దినేష్ వారి సేవలను కొనియా డారు.వైసిపి పాలనలో డాక్టర్ స్వామి దినేష్ మడకశిర నియోజక వర్గం వైసిపి బూత్ కమిటీల మేనేజర్ గా పార్టీ అభివృద్ధికోసం ఎంతగానో కృషి చేసారన్నారు.అదేవిదంగా పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండదండలు అందిస్తూ అపాద్బందవుడు గా అయన చేసిన సేవలను అయన గుర్తుచేసారు.ఈకార్యక్రమంలోవైసిపిసీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు, వైసిపి శ్రేణులు,పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## దేవిరెడ్డి కుటుంబ వివాహ వేడుకల్లో మాజీ మంత్రి శంకరనారాయణ



**గోరంట్ల, మే 9మనం న్యూస్ :** గోరంట్ల మండలం కొండాపురం మాజీ సర్పంచ్ చలమయ్యగారిపల్లి వెంకటేశ్వర్ రెడ్డి (బాబురెడ్డి) కుమార్తె స్వాతి రెడ్డి మరియు జగదీష్ కుమార్ రెడ్డి వివాహ మహోత్సవం మండల పరిధిలోని జీనం వాండ్లపల్లి వద్దనున్న రాజ్ కన్వెన్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలగుండ్ల శంకరనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బాబు రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి



**గోరంట్ల, మే 9మనం న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ హాల్‌లో కొండాపురం పంచాయతీ చలమయ్యగారిపల్లి వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ బాబు రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన చరణ్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మలసముద్రం మాజీ సర్పంచ్ కుమార్తె నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బీకే పార్థసారథి కుటుంబ సభ్యులు



**గోరంట్ల, మే 9 మనం న్యూస్ :** గోరంట్ల మండలం మలసముద్రం పంచాయతీ మాజీ సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుక గోరంట్ల పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి, అల్లుడు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సువర్ణ అశ్వర్థ రెడ్డి కుటుంబ సభ్యులకు ఎంపీ పార్థసారథి కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు యువజంట ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు బాల బాలికల భద్రతపై అవగాహన

### – పాల్గొన్న డిఎస్పి, ఎంపీడీఓ ఐసీడీఎస్ ఉద్యోగులు

కదిరి,మే09మనంన్యూస్::–జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ శివ నారాయణస్వామి సూచనలతో శనివారం కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామంలో మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఎస్ఐ గౌతమి, కదిరి ఎంపీడీఓ , ఐసీడిఎస్ సూపర్వైజర్ పాల్గొన్నారు. మహిళలు, బాలికలు మరియు చిన్నారుల రక్షణపై అవగాహన కల్పించేందుకు నయారా పెట్రోల్ బంక్ నుండి స్పేస్ జూనియర్ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్పేస్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేసి, మహిళలు మరియు విద్యార్థినులకు పోక్సో చట్టం, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు, మహిళల భద్రత మరియు ఇతర సామాజిక అంశాలపై ఎస్ఐ గౌతమి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రొజెక్టర్ సహాయంతో అవగాహన వీడియోలను ప్రదర్శించి, మహిళలు, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సురేంద్ర బాబు చొరవతో పూర్తయిన భక్త

**కళ్యాణదుర్గం టౌన్ మే 09 మనం న్యూస్:** హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ కురుబ సోదరులు కళ్యాణదుర్గం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కురుబ సామాజిక వర్గం కోసం పట్టణంలో రూ.20 లక్షలతో భక్త కనకదాస కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. ఆ సమయంలో 70 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే అనంతరం ప్రభుత్వం మారడంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇప్పటికే పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు సైతం నిలిపివేయడంతో నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. తాజాగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవ తీసుకుని, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారథి నిధుల నుంచి రూ.25 లక్షలు మంజూరు చేయించడంతో భక్త కనకదాస కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తయింది. ఇప్పటికే కంబదూరు రోడ్డులో భక్త




కనకదాస విగ్రహం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే, ఇప్పుడు కమ్యూనిటీ భవనం పూర్తి చేయించడంతో నియోజకవర్గంలోని కురుబ సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్ర బాబు కు కృతజ్ఞతలు తెలిపారు.



## మామిడిమాకులపల్లి సత్యమ్మ దేవస్థానంలో చోరీ కలకలం

**:గ్రామ దేవత సత్యమ్మ దేవి ఆలయంలో చోరీ**

**లేపాక్షి మే 09 ( మనం న్యూస్):** గ్రామస్తుల ఆరాధ్య దైవం, మామిడిమాకులపల్లి గ్రామ దేవత అయిన శ్రీ సత్యమ్మ దేవి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**ఘటన వివరాలు:**

శుక్రవారం రాత్రి ఆలయ తాళాలు పగలగొట్టిన దొంగలు లోపలికి ప్రవేశించారు. గర్భాలయంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి అలంకరించిన ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. శనివారం తెల్లవారుజామున ఆలయానికి వచ్చిన అర్చకులు, తలుపులు తెరిచి ఉండటం గమనించి గ్రామస్తులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు.

పవిత్రమైన ఆలయంలో ఇలాంటి అపచారం జరగడంపై భక్తులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





## చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మే09 మనంన్యూస్:** కదిరి నియోజకవర్గం తలపుల మండలం శింగనపల్లి గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేసి 41 రోజు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి శనివారం అమ్మ వారిని దర్శించుకున్న కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ , తలుపుల మండల నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ మహోత్సవం హర్షా టయోటా కదిరి



**కదిరి, మే09 మనంన్యూస్:** కదిరి పట్టణంలోని బాయ్స్ కాలేజ్ మైదానంలో శనివారం వినియోగదారుల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న హర్షా టయోటా గ్రామీణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.

## భక్తి శ్రద్ధలతో రోషన్ షా వలి ఉరుసు

**కళ్యాణదుర్గం టౌన్ మే 9 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో రోషన్ షా వలి ఉరుసు నేడు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఉరుస జరిగింది.. ఉదయం పట్టణ పురవీధులలో వన్నూరుస్వామి (పీర్ల) ప్రతిమను ఊరేగింపు నిర్వహించారు..భక్తులు కుల,మతాలకు అతీతంగా స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు.. కొండపై ఉన్న. రోషన్ షా వలి దర్గా ను దర్శించుకోవడానికి ఇతర ప్రాంతాల నుండి భక్తులు పోటేత్తారు.. ఉరుసలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్త్ నిర్వహించారు..కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసినారు.





## సోమగట్ట హై స్కూల్ విద్యార్థినుల "నవోదయం"





**చిలమత్తూరు, మే 09, మనం న్యూస్ :** మొన్న వెలవడిన పదో తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన సోమగట్ట జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు మరోసారి పాఠశాల గౌరవాన్ని నిలబెట్టారు. లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయానికి ఇద్దరు విద్యార్థినులు ఎంపికై ఉపాధ్యాయుల మన్ననలు పొందారు. నవోదయ విద్యాలయం 11వ తరగతికి బి.నవ్య శ్రీ, టి. శిరీష ఎంపికైనట్లు ఎమ్ఈఓ 1 హనుమంతురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శంకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాల 93% ఉత్తీర్ణత సాధించి మండల పరిధిలో అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన సోమగట్ట ఉపాధ్యాయ బృందానికి మరియు నవోదయ విద్యాలయానికి ఎంపిక కావడిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# అనంత రైతాంగాన్ని బతికించండి

-- ఎన్నడూ లేని విధంగా అడుగంటిన భూగర్భ జలాలు
-- కళ్లెదుటే ఎండిపోతున్న పంటలు చూసి రైతుల్లో ఆందోళన
-- తక్షణం రక్షక తడులు అందించి రైతాంగాన్ని ఆదుకోండి
-- చంద్రబాబు సీఎం అయ్యాక జిల్లాలో 70 మందికి పైగా రైతుల ఆత్మహత్య
-- ఏ ఒక్క రైతు కుటుంబానికీ అందని రూ. 7 లక్షల సాయం
-- ఖరీఫ్ ముందుకొస్తుంటే కనీసం యాక్షన్ ప్లాన్ అనేది లేదా?
-- వ్యవసాయమే కీలకమైన జిల్లాలో రెగ్యులర్ జేడీ నియమించుకోలేని అసమర్థ ప్రభుత్వమిది
-- మార్కెట్ యార్డులున్న ప్రాంతాల్లో కమీషన్ల దందాలో ప్రజాప్రతినిధులు
-- కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయం
-- రెండేళ్లుగా రైతాంగానికి అందని ఇన్‌పుట్ సబ్సిడీ
-- ఉచిత పంటల బీమాకు మంగళం పాడిన చంద్రబాబు
-- యూరియా బ్లాక్‌మార్కెట్‌కు తరలించిన వాళ్లపై చర్యలేవీ?
-- మొక్కజొన్న, వరి ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలి
-- హంద్రీనీవా ద్వారా వచ్చిన నీళ్లు ఏమయ్యాయి?
-- నిజంగా చెరువులను నీటితో నింపితే భూగర్భ జలాలు ఎందుకు అడుగంటుతాయి?
-- వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూటి ప్రశ్న



**అనంతపురం, మే 09, మనం న్యూస్ :** "కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎన్నడూ లేని విధంగా జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఉద్యాన పంటలన్నీ ఎండిపోతున్నాయి. కన్నబిడ్డల్లా పెంచుకున్న తోటలు కళ్లెదుటే ఎండిపోతుంటే రైతులు తల్లడిల్లిపోతున్నారు" అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ " రైతులను ఆదుకునే విషయంలో ప్రజాప్రతినిధులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండీ ఏం ప్రయోజనం? అనంతపురం జిల్లాలోని 20 మండలాల్లో నీటిమట్టాలు తగ్గిపోయాయి. ఏడు నుంచి ఎనిమిది మండలాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అయినా ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదు. పంటలు పరిశీలించలేదు. కనీసం రక్షక తడులు అందించాలన్న ప్రయత్నం లేదు. గతంలో ఇలాంటి పరిస్థితి ఉంటే రక్షక తడులు అందించిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఎందుకు అందించడం లేదు? కూటమి పాలనలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. ఎన్నడూ లేని విధంగా మామిడి, అరటి, చీనీ ధరలు పతనమయ్యాయి. రైతులకు గిట్టుబాటు కావడం లేదు కానీ, బయట మార్కెట్‌లో మాత్రం వినియోగదారులు అధిక ధరలకు కొనాల్సి వస్తోంది. జిల్లాలో మార్కెట్ యార్డులు ఉన్న ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు కమీషన్లు దండుకుంటున్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక ఖరీఫ్, రబీ సీజన్లు మారుతున్నాయి తప్పితే రైతులకు గిట్టుబాటు ధరలు మాత్రం అందడం లేదు. మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.2400 ఉంటే రూ.1500 నుంచి రూ.1600కు అమ్ముకునే పరిస్థితి. వరి కోతలు ప్రారంభం అయినా ఎక్కడా మద్దతు ధరకు కొనుకోలు చేయడం లేదు. ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతోంది. పక్క రాష్ట్రాల్లో పంటలకు మద్దతు ధర ఇస్తున్నా ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్‌లోనే రైతులను ఆదుకున్నాం. కానీ కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదు. రెండేళ్లుగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఉచిత పంటల బీమాకు మంగళం పాడి రైతులను నష్టాల ఊబిలోకి నెట్టారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు రైతుల గురించి ఆలోచించే తీరిక లేకపోవడం శోచనీయం. ప్రజలకు ఏదో చేసేస్తున్నామని మభ్యపెట్టడానికే సీఎం చంద్రబాబు కలెక్టర్లతో సమీక్షల పేరుతో డ్రామా ఆడుతున్నారు. వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కనీసం సమీక్ష చేయని దయనీయ పరిస్థితి ఉంది. గతంలో హంద్రీనీవా ద్వారా 20 టీఎంసీలు వచ్చినప్పుడు కూడా భూగర్భ జలాలు ఇంతలా అడుగంటిపోయే పరిస్థితి ఎక్కడా లేదు. లోకలైజేషన్ లేని అనంతపురం చెరువుకే గతంలో నీటితో నింపాం. కానీ నేడు హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నీళ్లు తెచ్చామని గొప్పలు చెప్పడం తప్పితే ఆ నీళ్లు ఎక్కడికెళ్లాయో చెప్పలేని పరిస్థితి ఉంది. నిజంగా చెరువులను నీటితో నింపి ఉంటే ఎందుకు భూగర్భ జలాలు అడుగంటిపోతాయో ఆత్మపరిశీలన చేసుకోండి. జిల్లాకు మంత్రులు కూడా చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. మేం ఏదైనా మాట్లాడితే మాపై విమర్శలు చేస్తారు. రైతాంగం ఇబ్బందులు పడుతుంటే కళ్లుండీ కబోదుల్లా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో రెండేళ్లుగా వలసలు కూడా ప్రారంభం అయ్యాయి. రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రెండేళ్లలో ఏకంగా 70 మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటే ఏ ఒక్కరికీ రూ.7 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వలేదు. వ్యవసాయం కీలకంగా ఉన్న అనంతపురం జిల్లాలో కనీసం రెగ్యులర్ జేడీని కూడా నియమించుకోలేని ప్రభుత్వమిది. గత ఏడాది కూడా రైతులు విత్తనాలు, ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూన్ 1వ తేదీ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా కనీసం యాక్షన్ ప్లాన్ లేదు. సబ్సిడీ ఖరారు చేయలేదు. విత్తన పంపిణీ ప్రారంభించలేదు. గత సీజన్‌కు సంబంధించి సరఫరా చేసి విత్తన బకాయిలు చెల్లిస్తేనే ఈ సీజన్‌లో విత్తనాలు సరఫరా చేస్తామని ఏజెన్సీలు ఖరాఖండిగా చెబుతున్నాయి. అయినా ప్రభుత్వంలో చలనం లేదు. గత ఏడాది యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? మెయిన్ డీలర్ల నుంచే బయటి ప్రాంతాలకు యూరియా తరలిపోయిందని తెలినా చర్యలు శూన్యం. ఇప్పటికే జిల్లాకు స్పిక్ యూరియా సరఫరా చేశారు. వచ్చిన యూరియా ఏ రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచారో తెలియని పరిస్థితి ఉంది. కేవలం రికార్డుల్లో నమోదు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రమేయం లేకుండా ఇదంతా జరుగుతుందా? జిల్లాకు ఎంత యూరియా వచ్చింది.. ఏ రైతు సేవా కేంద్రంలో ఎంత అందుబాటులో ఉంచారో అధికారులు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇంకా గత ప్రభుత్వం మీద విమర్శలు చేయడానికే పరిమితం అవుతున్నారు. ఇంకా ఎంత కాలం గత ప్రభుత్వాన్ని విమర్శిస్తారు? ప్రజాప్రతినిధులు మీ ఆదాయమార్గాల గురించే కాకుండా రైతులను ఆదుకునే ఆలోచన చేయండి. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంతో పాటు ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు తక్షణం రక్షక తడులు అందించండి. జిల్లాలో రైతాంగాన్ని, వ్యవసాయాన్ని కాపాడండి" అని అనంత వెంకటరామిరెడ్డి కోరారు.

# అమ్మ అనంత ప్రేమకు అక్షర నీరాజనం

## - మాతృమూర్తులందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు

**గార్లదిన్నె మే 9 మనం న్యూస్ :** అమ్మ...రెండక్షరాల అద్భుతం. ఈ చిన్న పదంలోనే అనంతమైన విశ్వం ఇమిడి ఉంది. మనం తొలిసారి శ్వాస తీసుకున్న క్షణం నుండి, మన జీవితాన్ని అర్థవంతమైన ప్రయాణంగా మలిచే శాశ్వత నిధి అమ్మ. సృష్టిలో వెలకట్టలేనిది, వెతికినా దొరకనిది కేవలం తల్లి ప్రేమ మాత్రమే. మనం ఈ భూమిపై అడుగుపెట్టక ముందే, తన రక్తమాంసాలను పంచి మనకు ప్రాణం పోసిన 'శ్వాస' ఆమె. మన అడుగు తడబడిన ప్రతిసారీ, ధైర్యాన్ని నింపి గమ్యం వైపు నడిపించే 'ఆశ' ఆమె. అందుకే మనిషి జీవితానికి ఆది, అంతం... అన్నీ అమ్మే!

**నిస్వార్థతకు నిలువెత్తు రూపం**

తల్లి ప్రేమకు కొలమానం లేదు. అది అనంతం, అజరామరం. లోకంలోని ప్రతి బంధం ఏదో ఒక ప్రతిఫలాన్ని ఆశిస్తే, నిస్వార్థంగా ప్రేమించే ఏకైక బంధం అమ్మది మాత్రమే. మన పెదవి దాటని మాటను కళ్లతోనే చదివే హృదయం, అడగకముందే అవసరాలను తీర్చే మమకారం, మన ఎన్ని తప్పులనైనా క్షమించే విశాలత్వం... ఇవన్నీ అమ్మకే సొంతం. తాను కరుగుతూ కుటుంబానికి వెలుగునిచ్చే దీపం ఆమె. తన కలలను, కోరికలను త్యాగం చేసి, పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే జీవనరేఖ అమ్మ. నేడు సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రతి విజేత వెనుక, ఒక తల్లి నిరంతర తపస్సు, కఠోర శ్రమ దాగి ఉన్నాయి. ఆ అదృశ్య శక్తే మన విజయానికి పునాది.

**కుటుంబానికి ఊపిరి, సంస్కారానికి తొలి గురువు**

అమ్మను కేవలం గృహిణిగా చూడటం సమాజం చేస్తున్న పెద్ద పొరపాటు. నిజానికి ఆమె ఒక కుటుంబ నిర్మాత, ఒక సమాజ శిల్పి. రేపటి పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను మోసే విశ్వవిద్యాలయం ఆమె ఒడి. పిల్లలకు నడక, మాటలతో పాటు



నైతిక విలువలను, క్రమశిక్షణను, సేవాభావాన్ని, జాలిని నేర్పే తొలి గురువు అమ్మే. ఆమె రంగరించి పోసే సంస్కారమే రేపటి దేశానికి వెన్నెముక. అందుకే తల్లిని గౌరవించడం అంటే, ఒక వ్యక్తిని గౌరవించడం కాదు; ఒక సంస్కృతిని, ఒక నాగరికతను కాపాడుకోవడం.

**మారుతున్న కాలం... విస్మరిస్తున్న తరం**

ఈ యాంత్రిక యుగంలో మనం ఎన్నో సాధిస్తున్నాం, కానీ అతి ముఖ్యమైన బంధాన్ని మాత్రం విస్మరిస్తున్నాం.



కనిపించే దైవంలాంటి అమ్మను కొందరు భారంగా భావించి వృద్ధాశ్రమాలకు పరిమితం చేయడం సమాజానికే అవమానం. అమ్మ కోరుకునేది మీ ఆస్తులు కాదు, ఆస్తిపాస్తులు కాదు... కేవలం మీరు కేటాయించే కాస్త సమయం, మీరు చూపే ఆత్మీయత. ఆమె మౌనంలో దాగున్న ఆవేదనను వినే ఓపిక, ఆమె కన్నీళ్ల వెనుక ఉన్న అలసటను అర్థం చేసుకునే హృదయం మనకు ఉండాలి. అమ్మను నాలుగు గోడలకే పరిమితం చేయకుండా, ఆమెలోని శక్తిని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఈ తరం బాధ్యత. ఈ మాతృదినోత్సవం కేవలం ఒక శుభాకాంక్షతో, ఒక బహుమతితో ముగిసిపోవద్దు. ఇది ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన రోజు. ఆమె కళ్లలో ఆనందాన్ని వెతకాలి. ఆమె మనసులోని తీరని కోరికలను అడిగి తెలుసుకోవాలి. ప్రాణం ఉన్నంత వరకు ఆమెను కంటిపాపలా చూసుకోవడమే ప్రతి బిడ్డ ప్రాథమిక కర్తవ్యం.

అమ్మ అంటే గుర్తుచేసుకునే జ్ఞాపకం కాదు... నిత్యం మనల్ని సరైన మార్గంలో నడిపించే ఒక గమనం...లి శ్వాస ఆమె... ఆశ ఆమె... సర్వస్వం అమ్మే!

**మాతృదేవోభవ!**

**జి. అజయ్ కుమార్**

# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం..

## – హిందూపురం టూ టౌన్ పోలీసులు...

**హిందూపురం (మనం న్యూస్) మే 08:** బెంగళూరులోని తన ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయిన 11 సంవత్సరాల బాలుడు రొషన్, లోకల్ రైలు ద్వారా హిందూపురంకు చేరుకోగా... రహమత్పూర్ ప్రాంతంలో తిరుగుతుండటాన్ని గమనించిన మెకానిక్ ఇమ్రాన్ వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించడం అభినందనీయం. బాలుడు పూర్తి వివరాలు చెప్పలేని పరిస్థితిలో కూడా, హిందూపురం టూ టౌన్ పోలీసులు సాంకేతిక ఆధారాలు మరియు ప్రత్యేక సమాచార సేకరణ ద్వారా బాలుడి తల్లి యాస్మిన్ తాజ్‌ను గుర్తించి, సురక్షితంగా ఆమె చెంతకు చేర్చడం ప్రశంసనీయం. ప్రజల భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్న పోలీసులకు, అలాగే మానవత్వంతో ముందుకొచ్చిన ఇమ్రాన్‌కు హృదయపూర్వక అభినందనలు. పిల్లలు కనిపించకపోతే ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



## నారాయణ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలి




**హిందూపురం (మనం న్యూస్) మే 09:** హిందూపురం పట్టణంలో ఉన్న నారాయణ పాఠశాలలో ముందస్తు ప్రచారాలు మరియు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ పాఠశాల ముందు పిడి ఎస్ యు, ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ధర్నా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ఉన్న నారాయణ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు మరియు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో విద్యార్థులు దగ్గర్నుంచి వేల రూపాయల డబ్బులు వసూలు చేస్తుంది. కనీసం విద్యార్థులకు క్రీడా మైదానం, సైకిల్ స్టాండ్ వంటి సౌకర్యాలు కూడా కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

దానితోపాటు ఈ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు ,యూనిఫామ్ ,టై ,బెల్ట్ మరియు ఇతర సమగ్ర కొనాలి అని నిబంధన పెట్టి దాని రూపంలో కూడా వేల రూపాయలను తల్లితండ్రు దగ్గర నుండి దండుకుంటున్నారని అన్నారు. ఈ రకంగా ఫీజులు వసూలు చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఒకటి కూడా పాటించకుండా పాఠశాల నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు ఉండడం సరికాదని వారు అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ పాఠశాల యాజమాన్యంపై కఠినంగా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరు యూనియన్ల విద్యార్థి సంఘం నాయకులు బద్రి, నాగేంద్ర, సునీల్, నాజీర్, లక్ష్మీపతి, తరుణ్, వలిసాబ్, గౌరీ, శంకర్ పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

**–ప్రతి గ్రామానికి 55 ఎల్ పి సి డి నీరు అందేలా చర్యలు...నీటి సమస్యలపై రాజీ లేదు**
**–జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్**
**–ట్యాంకర్లతో తక్షణ నీటి సరఫరాకు ఆదేశాలు**
**జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి.. ప్రజారోగ్య రక్షణకు క్లోరినేషన్ తప్పనిసరి**



**పుట్టపర్తి, మే 9 మనం న్యూస్ :** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఆర్డబ్ల్యూఎస్ వన్ యాప్ మరియు వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ రిపోర్టులను ప్రతిరోజూ అప్డేట్ చేయాలని



అధికారులకు ఆదేశించారు. నీటి కొరత ఉన్న గ్రామాల్లో వెంటనే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను వినియోగించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్లు, మోటార్ల మరమ్మతులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, నీటి నమూనాలను తరచూ పరీక్షించి క్లోరినేషన్ ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. జిల్లాలో అమలులో ఉన్న జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయడంతో పాటు నిర్మాణంలో ఉన్న 271 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్సులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. "తాగునీటి సమస్యల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. ప్రతి వ్యక్తికి కనీసం 55 ఎల్ పి సి డి నీరు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మురళీధర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, ఇంజినీర్లు , సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.





## మరోసారి వ్యవసాయ జూదానికి

# సిద్ధమవుతున్న రైతన్నలు!

**- వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో రైతు భరోసా, పంట నష్టపహారం, పంటల బీమా తో ధీమా ఇచ్చిన జగనన్న!**
**- కూటమి ప్రభుత్వంలో... రైతులకు మొండిచెయ్యి!**
**- కోటి ఆశలతో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతన్న లు!**

**అమడగూరు , మే 9 మనంన్యూస్ :** మండలం లోని రైతులు ఎక్కువ భాగం వేరుసెనగ పంట నే నమ్ముకొని పంటను సాగుచేస్తారు. గత పది సంవత్సరాలుగా వేరుసెనగ పంట అతివృష్టి,అనావృష్టి కారణంగా రైతులు తరుచూ పంటను నష్టపోతున్నారు. అయితే ఈ ఏడాది కూడా రైతులు ఎంతో మొండి ధైర్యం తో మరోసారి వ్యవసాయ జూదానికి సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది రుతుపవనాలు లేటుగా రావడం వర్షాలు ఆలస్యం కావడంతో ఎట్టకేలకు గత రెండు రోజులుగా మండలం లో ఓ మోస్తరుగా వర్షం పడడం తో రైతన్న లు ఖరీఫ్ సీజన్ కు సిద్ధమవుతున్నారు. అయితే వరుసుగా వేరుసెనగ పంట నష్టపోతూ వస్తుండడం తో పంటను సాగుచేయడానికి రైతన్న ల చేతిలో చిల్లిగవ్వ లేకపోవడం తో పంటను సాగు చేయడానికి దిక్కు తోచని స్థితులలో అయోమయం లో పడ్డారు. మండలం లో దాదాపు 10 గ్రామ పంచాయితీ లలో 16 రెవిన్యూ గ్రామాలలో 6 వేలమంది రైతులు దాదాపు 29 వెలు ఏకరాలలో వేరుసెనగ పంట ను గత కొన్నేళ్లుగా సాగు చేస్తున్నారు. అయ్యితే పంట అతివృష్టి అనావృష్టి కారణంగా ఇక్కడ రైతన్న లు తరుచూ పంట ను నష్ట పోతున్నారు. ఓక ఏకరా పంట సాగుకోసం దొక్కి దున్నడానికి ట్రాక్టర్ కు గంటకు 1200 చెల్లించాలి అలా ఏకరాకు దాదాపు 4500 ట్రాక్టర్ కు చెల్లించాలి. ఇక వేరుసెనగ విత్తనం కు 5 వెలు దాకా ఖర్చ్ అవుతుంది. ఇక పంట లో కలుపు తీయడానికి మరో 4 వెలు ఖర్చు అవుతుంది. క్రిమి సంహారక మందులు కు మరో ఆరు వెలు దాకా అవుతుంది. పంట ను తొలిగించడానికి మరో పది వెలదాక ఖర్చు అవుతున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. దాదాపూ వేరుసెనగ పంట ను సాగు చేయడానికి ఏకారాకు 35 వేలు దాకా అవుతుంది. అయితే ప్రతి ఏడాది పంటను సాగు చేసి పంట దిగుబడి రాక రైతులు అప్పులు చేసి చేసిన అప్పులు తీర్చలేక కొంతమంది రైతులు అత్మహత్య లు కు పాల్పడి బలవర్ణ మరణాలకు పాల్పడుతున్నారు. అయితే రైతన్న లు మొండి ధైర్యం తో మరోసారి వ్యవసాయ జూదానికి సిద్ధమవుతున్నారు.

వైయస్ఆర్ ప్రభుత్వం లో జగనన్న హాయాం లో రైతన్నలకు వెన్నుదన్నుగా వుండి ప్రతి సంవత్స రం మే నెలలో ఖరీఫ్ సీజన్ లోనే రైతు బరోష అందించి రైతన్నల కు జగన న్న భరోసా కల్పించేవారు. అంతేకాకుండా పంట నష్టపోతే అఏడాది కి ఆ ఏడాదే పంట నష్ట పరిహారం అందించే వారు. అలాగే పంటల భీమా (ఇన్ష్ రెన్ష్) అందించి రైతులు ను జగనన్న ఆదుకొనే వారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతన్న ల ముఖాలలో చిరునవ్వులు చిందెంచుందుకు వైయస్ఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసింది

### కూటమి ప్రభుత్వం లో రైతన్న లకు మొండిచెయ్యి

కోటమి ప్రభుత్వం అధకారం చేపట్టి రెండు సంవతసరాల నుంచి రైతన్న లకు మొండిచెయ్యి చూపిస్తుంది. రైతన్నల కు అన్న దాత సుఖీభవ అందించి రైతన్న లనీ ఆదుకుంటామని గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది అన్న దాత సుఖీభవ ఏగ్గొట్టి రైతన్న లను మరోసారి మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని పలువురు ప్రభుత్వం పై మండి పడుతున్నారు. ఇక పంట నష్టపరిహారం, పంటల బీమా వూసే లేదు. ఖరిప్ సీజన్ మొదలవుతున్న ఇతవరకు విత్తనాలు అందక పోవడం తో రైతులు వ్యవసాయం చేయడానికి సందిగ్ధం లో పడ్డారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతు భరోసా నిదులు విడుదల చేసివిత్తనాలను సకాలం లో అందించి, రైతలును ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## భిక్షాటన చేసినందుకే స్టేషన్‌కు పిలిపించారా..?

**– ఆవేదన వ్యక్తం చేసిన వృద్ధులు:**
**– లేపాక్షి పోలీస్ స్టేషన్ వద్ద వృద్ధ మహిళలు**

**లేపాక్షి మే 9 (మనం న్యూస్ ):** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం పరిసరాల్లో భిక్షాటన చేసి జీవనం సాగించే వృద్ధ మహిళలు లేపాక్షి పోలీస్ స్టేషన్ వద్ద గంటల కొద్దీ పడిగాపులు కాసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. భిక్ష అడిగినందుకే తమను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారని వృద్ధ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లేపాక్షి ఆలయ దర్శనానికి వచ్చిన డీఎస్పీ వద్ద కొందరు వృద్ధ మహిళలు భిక్ష అడిగారు. దీంతో అసౌకర్యం కలిగిందనే కారణంతో స్థానిక పోలీసులు వారిని స్టేషన్‌కు పిలిపించినట్లు తెలుస్తోంది. అనంతరం స్టేషన్ బయట ఎండలోనే కూర్చోబెట్టడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

### "భిక్ష అడిగితే స్టేషన్‌కు పిలిపిస్తారా..?"

తాము పేదరికంతో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నామని, అలాంటి తమను స్టేషన్‌కు పిలిపించి గంటల తరబడి వేచి ఉండేలా చేయడం బాధాకరమని వృద్ధ మహిళలు వాపోయారు. "భిక్ష అడిగితే పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తారా..? మా బాధ ఎవరికి చెప్పుకోవాలి..?" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

### ఎండలో వేచి ఉన్న వృద్ధులు

స్టేషన్ బయట చెట్టు నీడలో వృద్ధ మహిళలు కూర్చొని కనిపించడం స్థానికులను కలచివేసింది. వృద్ధాప్యంలో ఆదుకునే వారు లేక ఆలయ ప్రాంతంలో భిక్షాటన ద్వారా కడుపు నింపుకుంటున్నామని వారు చెబుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించడం సరైంది కాదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు

పోలీసులు చట్ట పరిరక్షణతో పాటు మానవతా దృక్పథంతో కూడా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. వృద్ధ మహిళల పరిస్థితిని అర్థం చేసుకుని వారిని భయభ్రాంతులకు గురిచేయకుండా అవసరమైతే సంక్షేమ శాఖల ద్వారా సహాయం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.






# హిందూపురంలో ఘనంగా హజ్ శిక్షణ కార్యక్రమం

**– ఏపీ, కర్ణాటక హజ్ కమిటీ ఛైర్మన్ల హాజరు**

**హిందూపురం (మనం న్యూస్) మే :** స్థానిక ఆభాద్ పేటలోని మదీనా మసీదులో హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు గౌరవనీయులైన డైమండ్ బాబా ప్రత్యేక కృషితో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ?ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ హజ్ కమిటీ ఛైర్మన్ గౌరవనీయులైన అల్హాజ్ హసన్ బాషా మరియు కర్ణాటక హజ్ కమిటీ ఛైర్మన్ గౌరవనీయులైన అల్హాజ్ జుల్ఫికర్ అహ్మద్ టిప్పు ముఖ్య అతిథులుగా విచ్చేసి యాత్రికులకు దిశానిర్దేశం చేశారు. ?శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుండి సుమారు 166 మంది హజ్ యాత్రికులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు అల్హాజ్ ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ, యాత్రికుల సౌకర్యార్థం విచ్చేసిన ఇరు రాష్ట్రాల ఛైర్మన్లకు, ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# జనగణన సర్వేను పరిశీలించిన తహసీల్దార్



**అమడగూరు, మే 8 మనం న్యూస్ :** మండల పరిధిలోని చినగానిపల్లి, అమడగూరు గ్రామాలలో జరుగుతున్న జనగనణ సర్వేను తహసీల్దార్ మారుతీ ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ సర్వేను కచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించాలని వారు అధికారులకు సూచించారు.సర్వే ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించిన అధికారులు, అక్కడ పనిచేస్తున్న ఎన్యూమరేటర్స్ మరియు సూపర్వైజర్ల పనితీరును సమీక్షించారు. ప్రతి ఇంటి వివరాలను సరిగా నమోదు చేయడం, కుటుంబ సభ్యుల సంఖ్య, వృత్తి, విద్యా స్థాయి వంటి ముఖ్యమైన అంశాలను ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.జనగణన సర్వే ప్రభుత్వానికి కీలకమైన ఆధారంగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో ఈ డేటా ముఖ్య పాత్ర పోషిస్తుందని చెప్పారు. అందువల్ల ప్రతి వివరాన్ని నిష్పక్షపాతంగా నమోదు చేయడం ప్రతి సర్వే సిబ్బందికి బాధ్యతగా గుర్తు చేశారు.సర్వేలో పాల్గొనే సిబ్బంది సమయపాలనతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా సర్వేకు సహకరించి నిజమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.జనగణన సర్వేను విజయవంతంగా పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ మద్దిలేటి రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 9 మనం న్యూస్:** ధర్మవరం పట్టణంలోనే ఎల్సికిపురంలో వాల్మీకి కుల బాంధవులు ఏర్పాటుచేసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాయపాటి రామకృష్ణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వీరికి వాల్మీకి సోదరులు సాధారణంగా స్వాగతం పలికారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**సోమందేపల్లి– మనం న్యూస్ (మే 9):** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం మండల కేంద్రంలో గల వ్యాపార దుకాణాల యజమానులతో ఎస్ఐ సుధాకర్ యాదవ్ సమావేశా ఏర్పాట చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పెనుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో గల వ్యాపార దుకాణాల దగ్గర ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాలలో నేరాలు తగ్గడం మా పరిశీలల్లో జరుగుతోందని, ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానంతో మండలంలో, నేరాలు, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలను, అడ్డుకట్ట వేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని కావున దుకాణ యజమానులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, మండలంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి సహకరించాలని తెలియజేశారు.

# లేపాక్షిలో టీటీడీ కళ్యాణ మండప నిర్మాణానికి స్థల పరిశీలన

## : రూ. 5 కోట్లతో భారీ ప్రాజెక్ట్



**లేపాక్షి మే 09 (మనం న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆధ్యాత్మిక మరియు పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతన కళ్యాణ మండప నిర్మాణానికి అడుగులు పడ్డాయి. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు నేతృత్వంలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. లేపాక్షిలోని ప్రసిద్ధ జటాయు పార్క్ సమీపంలో కళ్యాణ మండప నిర్మాణానికి సంబంధించి టీటీడీ అధికారులు మరియు స్థానిక నాయకులు శనివారం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు సుమారు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. అత్యాధునిక వసతులతో మూడు అంతస్తులలో ఈ మండపాన్ని తీర్చిదిద్దనున్నారు.

**విశాలమైన వంటశాల మరియు భోజన సదుపాయం.**

శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య టీటీడీ ఏఈ దివాకర్ మాట్లాడుతూ.. లేపాక్షికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, వారికి మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా బాలకృష్ణ ఈ ప్రతిపాదనను టీటీడీ ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. దీనికి టీటీడీ సంస్థ సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ జయప్ప, మండల కన్వీనర్ అభిలాష్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగాభవాని అమ్మవారి ఊరేగింపు..

- ఆకట్టుకున్న కీలుగుర్రాళ్ల వేషధారణలు
- కనువిందుపరిచిన దుర్గమ్మ విన్యాసాలు
- మారు మ్రోగిన పిల్లల గ్రోవి



**గాండ్లపెంట, మే 9 మనం న్యూస్:** గాండ్లపెంటలో గంగాభవాని అమ్మవారి 18 వ వార్షికోత్సవంలో భాగంగా శనివారం సాయంత్రం గాండ్లపెంట గంగాభవాని అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం వైభవంగా సాగింది. నంద్యాలకు చెందిన కళాకారులు చేపట్టిన దుర్గమ్మ విన్యాసాలు, పీలేరుకు చెందిన పిల్లన గ్రోవి కోలాటం, కీలుగుర్రాళ్ల వేషధారణలు, కళాకారులు చేపట్టిన చెక్కభజనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారు మండల కేంద్రంలో పురవీధుల గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ముఖ్యంగా బెజవాడ కనకదుర్గమ్మ విన్యాసాలు, పలు దేవుళ్లకు చెందిన కీర్తనలకు కళాకారులు చేపట్టిన నృత్య ప్రదర్శన సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. దారి పొడువునా మహిళలు అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవం ముందు యువతులు నూనె దీపాలతో అమ్మవారి ఎదుట ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రథోత్సవం ముందు డప్పులు వాయిద్యాలు, పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. అడుగడుగునా అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు మహిళలు, యువతులు పెద్ద ఎత్తున వీధుల్లోకి తరలివచ్చారు. అమ్మవారి వార్షిక తిరుణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై సుమతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నటరాజ్ శెట్టి, ఆనంద్, లక్ష్మీ నరసింహ గౌడ్, మల్లికార్జున, మహేష్, ఓబుల రెడ్డి, కోటేశ్వర్లు, గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# ఆరుగురు నిందితుల అరెస్ట్- వారిపై రౌడీ షీటర్ నమోదు

- భూ వివాదమే కిడ్నాప్‌కు కారణం : ఇంచార్జ్ డీఎస్పీ నరసింగప్ప
- వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ ను ఎస్సై ఉమాదేవినీ , పోలీసు సిబ్బందిని అభినందించిన డీఎస్పీ



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 9 మనం న్యూస్:** రైతు ముసుగు నారాయణప్పను కిడ్నాప్ చేసిన వారిపై రౌడీ షీటర్ నమోదు చేసినట్లు ధర్మవరం ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప తెలిపారు. శనివారం స్థానిక వన్టౌన్ పోలీస్ స్టేషన్లో ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప మీడియాతో మాట్లాడుతూ.,ముదిగుబ్బ మండలం కమ్మవారిపల్లికి చెందిన ముసుగు నారాయణకు, ధర్మవరం పట్టణానికి చెందిన నంద్యాల రవితో 1997 సంవత్సరం నుంచి భూ వివాదం కొనసాగుతోందన్నారు.ఈ వివాదంపై మూడు నెలల క్రితం నారాయణ ఆర్డీఓ కోర్టులో కేసు వేసినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో శుక్రవారం మూడో వాయిదా కోసం ఆర్డీఓ కార్యాలయానికి వచ్చిన నారాయణను రవీందర్ నాయుడు,అతని కుమారుడు అరుణ్‌తో పాటు మరో నలుగురు కలిసి బలవంతంగా ఇన్నోవా కారులో ఎక్కించి కిడ్నాప్ చేశారని తెలిపారు. రాబడిన సమాచారం మేరకు వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ వెంటనే అప్రమత్తమై పోలీసు సిబ్బందితో కలిసి ఇన్నోవా వాహనాన్ని వెంబడించి కుంటిమద్ది గ్రామ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.నిందితుల వద్ద నుంచి ఇన్నోవా వాహనం,ద్విచక్ర వాహనం,తో పాటు బాధితుడు ముసుగు నారాయణతో బలవంతంగా రాయించుకున్న ఐదు ప్రామిసరీ నోట్లు,సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. అరెస్ట్ అయిన ఆరుగురిలో రవీంద్ర నాయుడు వైయస్సార్ కాలనీ ధర్మవరం, అరుణ్ కుమార్ వైయస్సార్ కాలనీ ధర్మవరం, పట్టణంలోని మార్కెట్ వీధికి చెందిన నారా మధుసూదన్ నాయుడు, వైయస్సార్ కాలనీకి చెందిన ప్రదీప్ కుమార్, ధర్మవరం మండల పరిధిలోని పోతుకుంట గ్రామములోని పసుపులేటి ఉదయ్, వైయస్సార్ కాలనీకి చెందిన బిల్లే హరి లను (మొత్తం ఆరుగురు నిందితులు) కేసు నమోదు చేసి, రౌడీషీట్లు కూడా తెరిచినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నరసింగప్ప హెచ్చరించారు.ఈ కేసును అత్యంత చాకచక్యంగా చేధించిన వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ను,ఎస్సై ఉమాదేవినీ, పోలీసు సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




## సైనికుల సేవలు మరువలేం

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 9 మనం న్యూస్:** దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్న సైనికుల సేవలను మరువలేనివని... దేశ పౌరులు కూడా ధైర్యాన్ని నింపుతూ దేశ రక్షణలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణప్ప, సిటిఓ నాగేంద్ర పేర్కొన్నారు. శనివారం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ సి సి క్యాడేట్స్ పెహల్గాం ఉగ్రదాడిపై జరిగిన ఆపరేషన్ సింధూర్ వార్షికోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు జాతీయ భావంతో సైనికుల సేవలను స్మరించుకుంటూ దేశ రక్షణలో వారి ప్రాధాన్యతను తెలియజేస్తూ పౌరులకు ధైర్యాన్నిస్తూ ఈ కార్యక్రమంలో ఆపరేషన్ సింధూరపై నినాదాలు ఇస్తూ ప్రతి ఒక్కరూ దేశ రక్షణ ఐక్యత సేవా భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్, రమేష్, శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

**విడపనకల్లు, మే 9 మనం న్యూస్:** మండలంలో శనివారం చోటుచేసుకున్న రెండు వేర్వేరు ఘటనలు విషాదాన్ని నింపాయి. ఒకరు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తూ మృతి చెందగా, మరో ఘటనలో యువతి ఆత్మహత్యకు పాల్పడింది.



**ఈతకు వెళ్లి వ్యక్తి మృతి :**

మండల కేంద్రానికి చెందిన బోయ ఓబులేసు (50) స్థానిక గౌరమ్మ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తూ లోతులోకి వెళ్లి నీటిలో మునిగిపోయారు. స్థానికులు వెంటనే గమనించి రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిసింది. మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



ఇదిలా ఉండగా, పాల్తూరు గ్రామానికి చెందిన పవిత్ర (19) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న ఆమె, నొప్పి భరించలేక మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ టోర్నమెంట్

**చెన్నేకొత్తపల్లి మే 9 మనం న్యూస్ :** సికె పల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీస్ క్రికెట్ గవర్నమెంట్ 16వ తేదీ నుండి నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ చెన్నేకొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో జరగనుంది. క్రీడాకారులు సి కే పల్లి , రామగిరి , కనగానపల్లి మండలాలకు చెందినవారై ఒకే గ్రామం క్రీడాకారులు పాల్గొనాలి. ప్రతి మ్యాచ్ కు పవర్ ప్లే కలదు , 500 రూపాయలు ఎంట్రీ ఫీజు కట్టి క్రికెట్ జట్టు పేరు 12వ తేదీ లోపు నమోదు చేసుకోవాలి , మొదటి విజేతలకు 40 వేల రూపాయలు బహుమానం అందజేయబడుతుంది రెండవ బహుమతి 30 వేలు , మూడవ బహుమతి 20000, నాలుగవ బహుమతి పదివేల రూపాయలు అందించబడతాయి. అంపర్లదే తుది నిర్ణయము , ప్రతి మ్యాచ్ కు ఆర్గనైజర్ వద్దనే బాల్ తీసుకోవాలి , ప్రతి క్రీడాకారుడు అంబర్ల నిర్ణయానికి కట్టుబడి ఉండాలి మొదలగు నిబంధనలు క్రీడాకారులు తప్పనిసరిగా పాటించాలి, వివరాలకు సునీల్ 6304052194 , లోకి 8885418722, నవీన్ 8008506923 నెంబర్లకు సంప్రదించాలి . మూడు మండలాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

## సహజ వ్యవసాయానికి కొత్త దారిగా మిశ్రిత సాగు విధానం

**–ఇరవై ఐదు రకాల జీవ వైవిధ్య విత్తనాలతో ప్రకృతి స్నేహ సాగు**
**–ఘన జీవామృతంతో భూమికి పోషణ -- రైతుకు మెరుగైన ఫలితం**
**–క్షేత్ర సందర్శనలో రైతులకు ప్రత్యక్ష మార్గదర్శనం**
**–అర్ధచంద్రాకార నమూనాతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం**
**–సహజ సాగు వైపు అడుగులు వేస్తున్న ధర్మవరం రైతులు**
**– పంటల వైవిధ్యంతో భూమి సారవంతతకు బాటలు"**



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 9 మనం న్యూస్:** మండల పరిధిలోని మలకాపురం యూనిట్‌లో విస్తృత స్థాయి క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ ప్రత్యక్షంగా పాల్గొని రైతులకు సహజ వ్యవసాయం, జీవ వైవిధ్య పద్ధతులపై అవగాహన కల్పించారు. మలకాపురం గ్రామానికి చెందిన రైతు మొండి లక్ష్మి నరసమ్మ పొలంలో ఒక ఎకరం విస్తీర్ణంలో పంటల



మిశ్రిత సాగు విధానంలో విత్తనాల విత్తకం చేపట్టబడింది. ఇందులో ఐదు రకాల ప్రధాన పంటలతో పాటు ఇరవై ఐదు రకాల జీవ వైవిధ్య విత్తనాలను విత్తన శుద్ధి చేసి, ఘన జీవామృతం వినియోగించి ట్రాక్టర్ గొర్రుతో శాస్త్రీయ పద్ధతిలో విత్తడం జరిగింది. ఈ విధానం ద్వారా భూమి సారవంతత పెరగడంతో పాటు పంటల వైవిధ్యం, సహజ సమతుల్యత మెరుగుపడుతుందని అధికారులు వివరించారు. అనంతరం గొట్లూరు గ్రామంలో రైతు పోతులయ్య రెండున్నర ఎకరాల మిశ్రిత సాగు పొలాన్ని పరిశీలించడం జరిగింది. అలాగే రైతు నరేష్ ఒకటిన్నర ఎకరాల పొలాన్ని సందర్శించి పంటల అభివృద్ధి, నిర్వహణ పద్ధతులపై సూచనలు అందించారు. తదుపరి రేగాటిపల్లి గ్రామంలో ఒకటిన్నర ఎకరాలలో అమలు చేస్తున్న అర్ధచంద్రాకార నమూనాను పరిశీలించి, వర్షపు నీటి సంరక్షణ, నేల తేమ నిల్వ, పంటల వృద్ధికి ఈ నమూనా ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ , ఓబిలేసు, పక్కీరప్ప, నాగరత్నమ్మ, రైతు లక్ష్మి నరసమ్మ, ఇతర రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా డాక్టర్ స్వామిదినేష్ జన్మదిన వేడుకలు

**– వివిధ సేవకార్యక్రమాల్లో వైసిపి శ్రేణులు**

**మడకశిర,మే 09, మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని మాజీ



ఎమ్మెల్యే,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిఇసి సభ్యుడు డాక్టర్ తిప్పేస్వామి తనయుడు వైసిపి యువనేత డాక్టర్ స్వామి దినేష్ జన్మదిన వేడుకలను శనివారం వైసిపి శ్రేణులు అంగ రంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. దివంగత మహానేత,డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు,ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో వివిధ సేవకార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్బంగా మున్సిపల్ వైస్ చైర్మన్ రాంచంద్రరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తనయుడు వైసిపి యువనేత డాక్టర్ స్వామి దినేష్ వారి సేవలను కొనియాడారు. వైసిపి పాలనలో డాక్టర్ స్వామి దినేష్ మడకశిర నియోజక వర్గం వైసిపి బూత్ కమిటీల మేనేజర్ గా పార్టీ అభివృద్ధికోసం ఎంతగానో కృషి చేసారన్నారు. అదేవిదంగా పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలుగా అండదండలు అందిస్తూ అపాద్బందవుడు గా అయన చేసిన సేవలను అయన గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు,వైసిపి శ్రేణులు,పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కుమార్తె వివాహానికి ఎంపీని ఆహ్వానించిన షేక్ అజ్మతుల్లా

**–గోరంట్లలో మే 17న ఘనంగా వివాహ వేడుకలు**
**–నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఎంపీకి ప్రత్యేక ఆహ్వానం**

**గోరంట్ల మే 9 మనం న్యూస్:** గోరంట్ల పట్టణానికి చెందిన మాజీ కో-ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా తన కుమార్తె వివాహ కార్యక్రమానికి అనంతపురం ఎంపీ అంబికా జి లక్ష్మీనారాయణ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. మే 17వ తేదీన గోరంట్ల మండలంలోని గుమ్మయ్యగారిపల్లి సమీపంలోని ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీని కోరారు. ఆహ్వాన కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ



సభ్యుడు దేవరకొండ ఉమాశంకర్, సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు గిరిధర్ గౌడ్, నాగేనాయక్, వేణు జయరామ్, చైర్మన్ బెల్లాల చెరువు చంద్ర, డైరెక్టర్ నబీ రసూల్, ఆదినారాయణ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.